https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా [redacted] ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వేను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

## 99. అజ్ జిల్‌జాల్ — సూరతు జ్జిల్‌జాల్ — 99 سورة الزلزلة مدنية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ۝ |
| 1 భూమి చాలా తీవ్రమైన తన ప్రకంపనలతో కంపింపజేయబడినప్పుడు, | ఇజా జుల్‌జిలతిల్ అర్దు జిల్‌జాలహా (1) | إِذَا زُلۡزِلَتِ ٱلۡأَرۡضُ زِلۡزَالَهَا ۝١ |
| 2 మరి భూమి తన బరువులన్నింటినీ తీసి బయటపడవేసినప్పుడు, | వ అఖ్‌రజతిల్ అర్దు అత్సఖాలహా (2) | وَأَخۡرَجَتِ ٱلۡأَرۡضُ أَثۡقَالَهَا ۝٢ |
| 3 "అరె! దీనికేమైపోయింది?" అని మనిషి (కలవరపడుతూ) అంటాడు. | వ ఖాలల్ ఇన్‌సాను మా లహా (3) | وَقَالَ ٱلۡإِنسَٰنُ مَا لَهَا ۝٣ |
| 4 ఆ రోజు భూమి తన సంగతులన్నీ వివరిస్తుంది. | యౌమఇజిన్ తుహద్దిత్సు అఖ్‌బారహా (4) | يَوۡمَئِذٖ تُحَدِّثُ أَخۡبَارَهَا ۝٤ |
| 5 ఎందుకంటే నీ ప్రభువు దానికి, ఆ మేరకు ఆజ్ఞాపించి ఉంటాడు. | బి అన్న రబ్బక అవ్‌హా లహా (5) | بِأَنَّ رَبَّكَ أَوۡحَىٰ لَهَا ۝٥ |
| 6 ఆ రోజు జనులు– వారి కర్మలు వారికి చూపబడేందుకుగాను – వేర్వేరు బృందాలుగా తరలివస్తారు. | యౌమఇజియ్ యస్దురున్నాసు అష్‌తాతల్ లి యురౌ అఅ్‌మాలహుమ్ (6) | يَوۡمَئِذٖ يَصۡدُرُ ٱلنَّاسُ أَشۡتَاتٗا لِّيُرَوۡاْ أَعۡمَٰلَهُمۡ ۝٦ |
| 7 కనుక ఎవడు అణుమాత్రం సత్కార్యం చేసినా దాన్ని అతను చూసుకుంటాడు. | ఫ మైఁ యఅ్‌మల్ మిత్సఖాల జర్రతిన్ ఖైరైఁ యరహ్ (7) | فَمَن يَعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ خَيۡرٗا يَرَهُۥ ۝٧ |
| 8 మరెవడు అణుమాత్రం దుష్కార్యం చేసినా దాన్ని అతను చూసుకుంటాడు. | వ మైఁ యఅ్‌మల్ మిత్సఖాల జర్రతిన్ షర్రైయ్ యరహ్ (8) | وَمَن يَعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٖ شَرّٗا يَرَهُۥ ۝٨ |